## తెలుగు పంచాంగం 1 /2/2025,శనివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:10
తిథి:
శుక్ల పక్ష తృతీయ
ప్రారంభం: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12:50
ముగింపు: ఫిబ్రవరి 2 సాయంత్రం 3:25
నక్షత్రం:
అనూరాధ (ముగింపు)
ప్రారంభం: జనవరి 31 మధ్యాహ్నం 12:20
ముగింపు: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 2:50
జ్యేష్ఠ
ప్రారంభం: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 2:50
ముగింపు: ఫిబ్రవరి 2 సాయంత్రం 5:25
శుభ సమయాలు:
అమృతకాలం: సాయంత్రం 4:10 నుండి 5:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:35 నుండి 10:57 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:42 నుండి 3:05 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 6:48 నుండి 7:30 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 3:15 నుండి 4:50 వరకు
పండితుల సూచన:
శనివారం హనుమాన్, శని దేవుని పూజలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శని దోష నివారణకు ఈ రోజున ప్రత్యేక పూజలు శ్రేయస్కరం.



వాసవి మాత ఆత్మర్పణ దినోత్సవం సందర్బంగా వాసవి అమ్మ వారి అలంకరణ షాద్ నగర్ వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయం.....

## గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎర్రోళ్ల రాఘవేందర్




**కడ్తాల్, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

**ప్రజా నాట్య మండలి వ్యవస్థాపకుడు,** మొదటి దశ తెలంగాణ ఉద్యమ వీరుడు గద్దర్ జయంతి వేడుకలను తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరుపురానిది. ఆయన ప్రజలను చైతన్య పరచి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపోయేలా చేశారు" అని కొనియాడారు. అనంతరం గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి, పేదలకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివేరు మాధవులు, రావుల కుమార్ గౌడ్, కాంటేకర్ వెంకటేష్, మూడ గిరి, కందికంటి శివ, కావలి కుమార్, క్యామ మహేష్, పోతగల్ల మురళీ, గండికోట శేఖర్, ఎండీ శాకీర్, విజయ్ తదితర యువజన సంఘం నాయకులు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**యాచారం జనవరి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు తక్కలపల్లి గ్రామంలో వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ ( జెడ్.సి)ప్రొద్దుటూరి సురేందర్ గుప్త దంపతులు అమ్మవారి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి వాసవి మాతా సహస్ర స్తోత్రం పఠించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.జి ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా, తడకమల లక్ష్మణ్ గుప్త, కొండ నరేష్ గుప్త, రాజు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# అమనగల్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ





**అమనగల్,జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఆమనగల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో (కాటమయ్య గుట్టపై) గత రెండు రోజులుగా శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శ్రీ మైసమ్మ తల్లి నవగ్రహాలు.. కౌండిన్య మహర్షి వారి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలను అర్చకులు వైభవ్ రత్న విరుపాక్షి స్వామి, మల్లికార్జున శాస్త్రి, రత్న శ్రీకాంత్ శాస్త్రి, రత్నం భాను ప్రకాష్ శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం బహుజన విప్లవ వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జయపాల్ యాదవ్, వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితమే బడుగు బలహీనవర్గాలను మైనార్టీలను ఏకం చేసి రాజ్యాధికారం కొరకు పోరాడిన మహాయోధుడని మహిళలకు.. బడుగు





బలహీన వర్గాలకు విద్యావంతులు కావాలని ఆకాంక్షించిన అపర మేధావి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత పాపన్న గౌడ్ పోరాట పటిమను అలవర్చుకొని సమస్యలపై పోరాడాలని ఆ యోధుడిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మెన్ గంప వెంకటేష్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్, బీసీ జన సైన్యం స్టేట్ ప్రెసిడెంట్ నాగేష్ గౌడ్, బీసీ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. దుర్గయ్య గౌడ్, గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మట్ట వెంకటయ్య గౌడ్, తలకొండపల్లి గుజ్జుల మహేష్, ఏనుమల్ల రమేష్, అనిల్ గౌడ్, మండ్లి రాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, సురమల్ల సుభాష్, చలిచీమల సతీష్, బాలస్వామి గౌడ్, మల్లయ్య గౌడ్, ముక్తాల వెంకటయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ కొప్పుల లింగం గౌడ్, ఎక్సైజ్ సీఐ బధ్యనాథ్ చౌహాన్, మాజి జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, సుందూరి శేఖర్, సింగం శ్రీనయ్య, శ్రీకాంత్ సింగ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షుడు జగన్, శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, సిఐ చరమంద రాజు, తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగా రావి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు దూసకంటి యాదయ్య గౌడ్ , మండల గౌడ సం సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, నాయకులు తిరుపతి గౌడ్, వీరేశ్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణములో భక్తులు

**వనపర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి పూరి బాలరాజులు హాజరైనారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తిలో ప్రజలకు కష్టాలు రాకూడదని,మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు పల్లకి సేవ ఘనంగా నిర్వహించారని,ప్రత్యేకంగా ఆర్యవైశ్య మహిళా సంఘం వారు25 తామర గింజలతో అమ్మవారికలశంలో పెట్టడంతో ప్రత్యేక ఆకర్షణ చేశారు, 102 గోత్రాలు 108 మంగళ హారతులతో ప్రత్యేక పూజను పూజారి చంద్రశేఖర్ శర్మ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దాచ శివకుమార్ న్యాయవాది



కో ట్ర రామకృష్ణ పట్టణ అవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు వర్తక సంఘం సీనియర్ కమిటీ నాయకులు కలకొండ బాబు యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ జర్నలిస్ట్ మారం గోవిందు గుప్తా కూన శివ గుబ్బ ప్రణీత్ కూన చందు ఈపూరి భరత్ కూన శ్రీకాంత్ మెడిశెట్టి బాలకృష్ణ కున శివ కళ్యాణ్ రమణ నవీన్ కల్వ భుపేష్ కుమార్ మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కలకొండ భాగ్యలక్ష్మి అనంత ఉమామతి గుబ్బ మాధవి కొండూరు మంజుల ప్రవీణ్ కొంపల శ్రీలక్ష్మి ఆర్యవైశ్యమహిళలు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్దండలో ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు

**వెల్దండ, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పోరాటాన్ని, ఉద్యమాన్ని, చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్ మాట్లాడుతూ, "గద్దర్ ప్రజా సేవ గురించి తెలియని వారు ఎవరూ ఉండరు. ఆయన పాటలతో ప్రజలను చైతన్య పరిచే ఎన్నో భూ పోరాటాలు, బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేపట్టిన ఘనత గద్దర్ ది. విప్లవ పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తమ




హక్కులను తామే కాపాడుకోవాలని బడుగు బలహీన వర్గాలకు ఉద్యమ పాఠం నేర్పిన ఉద్యమ నాయకుడు గద్దర్" అని వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, రాములు, తిరుపతి, సుదర్శన్, ఆనంద్, గోరేటి సుధాకర్, సుధాకర్ ఆలూరి, ప్రవీణ్, ప్రశాంత్, జంగిలి జగదీష్, అల్లడి రంగయ్య, కృష్ణయ్య, పవన్, గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కేశవల్ల బిక్షపతి, జక్క గోపాల్, కోటి గారి శేఖర్, బొజ్జయ్య, రజిత, వెంకటయ్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరంలో గంగలా పొంగుతున్న మద్యం

- దేవాలయ భూముల పరిధిలోనే విచ్చలవిడిగా కల్లు , మద్యం విక్రయాలు
-పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు
-రాత్రింబవళ్లు మద్యం ప్రియుల పారవశ్యం
-ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న వైనం
-దేవాలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు తీవ్ర ఇబ్బందులు
-పట్టించుకోని ఆలయ నిర్వాహణ అధికారి
-ఆగ్రహానికి గురవుతున్న పరమేశ్వరుడి భక్తులు





**షాద్ నగర్, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం శ్రీ రామలింగేశ్వర దేవాలయం (రామేశ్వరం) పవిత్రతను కొందరు దెబ్బతీస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోనే విచ్చలవిడిగా మద్యాన్ని సేవిస్తున్నారు. ఇది పట్టించుకోవాల్సిన దేవాదాయశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు. అత్యంత పవిత్రమైన రామేశ్వరం దేవాలయంలో ఈ తతంగం రోజు వారిగా చోటు చేసుకుంటున్న భాగోతం దేవాలయ ప్రాంగణంతో పాటు పరిసరాల చుట్టూ మద్యం ప్రియులు తిష్ట వేశారు. కల్లు, మద్యం, సారాయి ప్రియులు రోజువారీగా రాత్రివేళలో స్వేచ్ఛగా సేద తీరుతున్నారు. పగటిపూట గుడి చుట్టుపక్కల మద్యం సేవిస్తుండగా ఇక రాత్రి వేళల్లో ఎలాంటి అడ్డు అదుపు లేకుండా దేవాలయ పరిధిలోనే మద్యం సేవిస్తున్నారు. ఉదయం పూట ఈ పరిసరాలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఎక్కడ చూసినా ఖాళీ సీసాలు దర్శనం ఇస్తున్నాయి. పొద్దున్నే భక్తులు గుడికి వెళుతూ ఈ పాపాన్ని కళ్లారా వీక్షిస్తున్నారు. స్వామి రథం, దేవాలయ పరిసర ప్రాంతాలో కూడా ఖాళీ సీసాలు కనిపిస్తున్నాయి. ఈ ఘోరం వెలుగు చూస్తున్న ఆలయ సిబ్బంది పట్టించుకకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పరమేశ్వర ఇదేం ఖర్మయ్య అంటూ భక్తులు పెదవి విరుస్తున్నారు. ఈ పరమేశ్వరుడి దేవాలయం షాద్ నగర్ నియోజకవర్గ మండల కేంద్రమైన ఫరూఖ్ నగర్ నుండి కేవలం 7 కి. మీ. దూరంలోను, సమీప రాజధాని హైదరాబాద్ నుండి 55 కి. మీ. దూరంలోనూ ఉంది. ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన రామేశ్వరం ప్రాంతానికి భక్తులు రాష్ట్రవ్యాప్తంగా దర్శనానికి వస్తూ ఉంటారు. శివరాత్రి పర్వదినం సమయంలో పక్షం రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం మహిమానిత్వం గురించి అందరికీ తెలుసు. ఇక్కడ ప్రతి ఏటా స్వామి వారి లింగం ఎదుగుతూ ఉంటుంది. శ్రీరాముడు సీతాన్వేషణలో భాగంగా ఈ దండకారణ్యంలో శివ లింగాన్ని ప్రతిష్టించినట్టు చరిత్ర చెబుతోంది. దేవాదాయ శాఖలో ఉన్న ఈ రామేశ్వరం ఆలయం పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత గ్రామ ప్రజాప్రతినిధులపై పాలకవర్గం పై అదేవిధంగా దేవాదాయ శాఖ అధికారులపై ఉంది. ఆలయం సంరక్షణ, పవిత్రత గురించి పట్టించుకోకపోవడం దారుణాతి దారుణం. రాత్రిపూట విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు మద్యం ప్రియుల భాగోతం కొనసాగుతున్నప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారు. ఉదయాన్నే ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఖాళీ మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఆలయ నిర్వాహకులు పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భక్తులు మాత్రం ఈ తతంగం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిరక్షణను పట్టించుకోకపోతే తామే స్వయంగా రంగంలోకి దిగాల్సి వస్తుందని భక్త సమాజం హెచ్చరిస్తోంది. మరి దేవదాయశాఖ అధికారులు, పాలకవర్గం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు.



షాద్ నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం లో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా

# సీఎం గారు మొగలిగిద్దను మండలం చేయండి

-బిజెపి జిల్లా నాయకులు, మొగిలిగిద్దవాసి కక్కునూరు వెంకటేష్ గుప్తా
-ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన వెంకటేష్ గుప్తా



**షాద్ నగర్, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చరిత్ర గల మొగిలిగిద్ద గ్రామాన్ని మండలం చేయాలని తమ గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిజెపి జిల్లా నాయకులు మొగిలిగిద్ద నివాసి కక్కునూరు వెంకటేష్ గుప్తా స్వయంగా కోరారు. మొగలిగిద్ద పూర్వ విద్యార్థి అయిన కక్కునూరు వెంకటేష్ గుప్తా సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక ప్రతిపక్ష నాయకులను ప్రత్యేకంగా కలుసుకొని వారి వినతులను స్వీకరించారు. ముఖ్యంగా కక్కునూరు వెంకటేష్ గుప్తా మొగిలిగిద్ద గ్రామాన్ని మండలం చేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు..

# ‘నాస్తికం ఒకశాస్త్రీయ ఆలోచన విధానం

– జిల్లా కార్యదర్శి భాస్కర్



**వనపర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** నాస్తికం అంటే ఒక శాస్త్రీయ ఆలోచన విధానం అని నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రము అంబేద్కర్ చౌక్ లో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో గుంటూరు జిల్లా మంగళగిరిలో జరగనున్న 33వ జాతీయ నాస్తికమేళా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాస్తిక ఉద్యమం అంటే కేవలం దైవభావాన్ని తిరస్కరించడమే కాదన్నారు. పరిశోధనాత్మకంగా నిరూపితమైన శాస్త్రవిజ్ఞానాన్ని నమ్మటమే అన్నారు. అది మనిషి పురోగమనానికి దోహదం చేస్తుందన్నారు. అమానవీయమైన సామాజిక వ్యవస్థ స్థానంలో సమసమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటుందన్నారు. నాస్తికమంటే ప్రశ్న అని, ప్రశ్న ఆధారంగానే సమాజ ప్రగతి, పురోగమనం వైపు సాగుతోందన్నారు. ప్రశ్నించిన సార్వాకులను సనాతనం శిక్షించింది అన్నారు. ఐదవ శతాబ్దంతో సనాతనం ప్రశ్నించినతత్వవేత్త సోక్రటీస్ కు విషమిచ్చి చంపిందన్నారు. 16వ శతాబ్దంలో సోనీ బ్రూనోను తగలబెట్టి చంపిందన్నారు. తాజాగా ప్రశ్నిస్తున్నారని కారణంతో స్టాన్ స్వామి, జె.ఎన్ సాయిబాబా మరణాలకు పాలకులుకారణమయ్యారన్నారు. పాసిస్తూ ధోరణి ప్రదర్శిస్తున్న పాలకులను ప్రశ్నిస్తూ బావ వికాస ఉద్యమంలో భాగంగా జరుగుతున్న 33వ జాతీయ నాస్తికమేళాకు వనపర్తి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు శ్రీరామ్, అబ్రహం గోపాలకృష్ణ ,శ్రీహరి ,సీఎన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎంవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



**దేవరకొండ, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన జక్కుల సత్తయ్య కుటుంబానికి ఎంఎల్ఎంవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఫౌండేషన్ వారు నిరుపేదలకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేశారు. ఎంఎల్ఎంవై ఫౌండేషన్ గతంలో కూడా ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టింది మరియు ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. గతంలో మాడెం సత్తయ్య యాదవ్ సర్పంచ్‌గా శేరిపల్లి గ్రామ ప్రజలకు అహర్నిశ సేవలందించారు అని ఫౌండేషన్ వర్గాలు పేర్కొన్నాయి.

# ఆమనగల్లు లో శ్రీ సాయిరాం కంటి ఆసుపత్రి ప్రారంభం







**ఆమనగల్లు, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు పట్టణంలోని సాయిరాం కాంప్లెక్స్ ఆవరణలో పాపిశెట్టి శ్వేత ఏర్పాటు చేసిన శ్రీ సాయిరాం కంటి ఆసుపత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, పాపిశెట్టి అరవింద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులే సానపెట్టాలి



**వనపర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** విద్యార్థుల్లో ఉన్న దాగి ఉన్న కళలను,విద్యార్థుల యొక్క ప్రతిభను మొదటగా గుర్తించేది ఉపాధ్యాయులే అని, వాటిని వెలికి తీసే బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిపై ఉంటుందని శుక్రవారం,తెలంగాణ టీచర్స్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించిన సందర్భంగా వనపర్తి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో తెలంగాణ టీచర్స్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి డి.వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షుడు వెంకటేష్,ఏదులమండలాధ్యక్షుడు,ప్రకాష్ సాగర్ పాల్గొన్నారు.

# ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**ఆమనగల్లు, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ మూడవ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శంకర్ నాయక్‌కు పార్టీల అతీతంగా మున్సిపాలిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కోకన్వీనర్ రవి రాథోడ్, టిఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ నిరంతరం కృషి చేయాలని, మరోసారి ఆదర్శ మున్సిపాలీ తీర్చిదిద్దాలని, ఆమనగల్ మున్సిపాలిటిని స్వచ్ఛ నీలపాలిగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలు, దేవెందర్, దశరథ్, శ్రీను, మల్లయ్య, సీతారాం, రాజేందర్, సికిందర్, నార్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రఘుపతి పేట- రామగిరి రోడ్డు



**కల్వకుర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి- తెలకపల్లి రోడ్డు మార్గమధ్యంలో రఘుపతి పేట దగ్గర గల దుందుభి నది వాగు ప్రవాహానికి సీసీ రోడ్డు పై నాచు పేరుకుపోవడం వల్ల మరియు ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితి కారణంగా పాదచారులు, వాహనదారులు గుంతలను గమనించలేకపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, దుందుభి నదిపై బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కల్వకుర్తిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర గద్దర్ స్మారక విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక, విప్లవకారుడు దివంగత గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ శర్మ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, గద్దర్ ఆట మాట పాట అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని గుర్తుచేశారు. జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరుష పాకుల శేఖర్, గోపాల్, బొజ్జన్న, పర్వతాలు, రమేష్, సైదులు, బాలస్వామి, కృష్ణయ్య, రజిత మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ లోని గాలి పోచమ్మ ఆలయంలో పదవ వార్షికోత్సవలు



**కుత్బుల్లాపూర్ జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని గాలి పోచమ్మ ఆలయంలో పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ :సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆశయాన్ని బతికించేది విప్లవం

-ఆయన మరణం ఆశయాల వనం
-గంగవరం రామకృష్ణారెడ్డి





**వనపర్తి, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆశయాలను బతికించేటివి విప్లవాలని గద్దర్ మరణించిన నాడే తెలంగాణలో ఒక విప్లవాల వనం ఉన్నట్లు తెలిసిందని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. విప్లవయుద్ధ నౌక గద్దర్ పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్దర్ లాంటి వారికి మరణం ఉండదని వారి ఆశయాల కోసం విప్లవాలను రగిలించే వ్యక్తులలో మొట్టమొదటి వరుసలో ఉండే వ్యక్తిగద్దర్అని,ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తూ, ఆయన పేరిట ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం, ఆయనను స్మరించుకోవడం శుభ పరిణామం అని రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే కసిరెడ్డి





**ఆమనగల్లు, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నదని ఆయన తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఇందిరమ్మ మాడల్ హౌజ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఆయన పీసీసీ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్‌తో కలిసి నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికారులు పూర్తి పారదర్శకతను పాటించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, ఎంపీడీవో కుసుమ మాధురి, తహసీల్దార్ లలిత, ఏపివో మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ, ఆలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఫిబ్రవరి 10 నుంచి 15 వరకు నిర్వహించనున్న ఈ బ్రహ్మోత్సవాలకు తొలి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, “కుత్బుల్లాపూర్‌లో అతి పురాతన దేవాలయమైన శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆలయ కమిటీ సభ్యులు కృషి చేయాలి. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి” అని అన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు నదీమ్ రాయ్, ఆలయ కమిటీ చైర్మన్ టి. రాజేందర్ సింగ్, కోశాధికారి ఎన్. లింగం గౌడ్, శ్రీరాములు, కమిటీ సభ్యులు మురళి గౌడ్, కుంట వేణుగోపాల్, శ్యాంసుందర్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

“ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!”
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవత దర్శనం చేసుకున్న సింగిరెడ్డి.వాసంతి



**పెబ్బేరు, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగాబి ఆర్ ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి.వాసంతి చౌడేశ్వరి దేవతనుదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు వాసంతి ని ఆహ్వానించి అమ్మవారి శేషవస్త్రం బహుకరించిన సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెవెంటమండల,పట్టణ అధ్యక్షులువనంరాములు,దిలీప్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండించిన రవి రాథోడ్



**ఆమనగల్, జనవరి 31 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడిన నాగర్ కర్నూల్ కో కన్వీనర్ రవి రాథోడ్, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రవి రాథోడ్ మాట్లాడుతూ, “ఎన్నో కష్టాలు, నష్టాలు చవిచూసి ఓ గిరిజన మహిళ దేశంలోనే అత్యున్నత స్థాయికి ఎదగడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోంది. అందుకే సంఖ్యాబలం లేకపోయినా రాష్ట్రపతి ఎన్నికల్లో తనపై అభ్యర్థిని నిలబెట్టి ఓటమికి కుట్ర పన్ని విఫలమైంది” అని అన్నారు.
“దేశ ప్రథమ పౌరురాలిని రబ్బరు స్టాంప్‌గా పేర్కొంటూ, ఇప్పుడు ఆమెను పేద మహిళ అని ఎగతాళి చేయడం గిరిజన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ దురహంకార భావజాలాన్ని తెలియజేస్తోంది. కింది స్థాయి నుంచి ఎదిగిన మహిళా అధ్యక్షురాలిపై దాడి చేయడం అమానుషం. ఇందుకు సోనియా గాంధీ తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి” అని రవి రాథోడ్ స్పష్టం చేశారు.

# భవిష్యత్ మొత్తం బీసిలదే

**– బోయపల్లి శ్రీరాములు**



**వరంగల్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వరంగల్ బీసి రాజకీయ యుద్ధ భేరీ సన్నాహక సమావేశంలో బోయపల్లి శ్రీరాములు మాట్లాడుతూ, “భవిష్యత్ మొత్తం బీసిలదే. పాలేరు పనికి స్వస్తి, పాలన పగ్గాలు చేతికి. బానీసలం కాదు, బహుజనులం. ఓటు మాదే, సీటు మాదే” అని స్పష్టం చేశారు. ‘పోరుసాగుతుంది, బీసిలది యుద్ధభేరి మోకుతుంది. రెండు నర కోట్ల బీసి ప్రజల బానిసత్వం పైన రాజ్యాధికారమా? మా అమాయకత్వం తో రాచరీకమా? ఓ సమాజమా, ఎక్కువ మార్కులు వచ్చినవానికి ఉద్యోగం ఇస్తున్నప్పుడు, ఎక్కువ జనాభా ఉన్న మాకెందుకు రాజ్యాధికారంలో హక్కు ఉండదు?” అని ప్రశ్నించారు. “మీ పదవులకోసం మా ఓట్లు కావాలి కానీ చట్ట సభలో మాకు హక్కు వద్దా? రేపు జరగబోయే కార్యక్రమానికి సబ్బండ బీసి జాతులు, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు అందరు మద్దతు పలుకుతున్నారు. పదవులు మీరెచ్చేది ఏంది, మీకు మేము కదా పదవి బిచ్చా పెట్టేది” అని అన్నారు. “చైతన్యం లేక కాదు, ఐక్యత లేకనే ఆగం అయ్యినాం. ఫిబ్రవరి 2న వరంగల్ బీసి రాజకీయ యుద్ధ భేరీ ఆర్ట్స్ కాలేజీ సాక్షిగా మా దమ్ము, మా బలం, మా బలగం ఏమిటి అనేది చూపిస్తాం. మా పోరాటం ఒక వర్గం మరో వర్గం పైన విద్వేషాలు రగిలించడానికి కాదు, మా ఉద్యమం మరో కులాన్ని కించపర్చడానికి కాదు, మా పోరాటం బీసి ప్రజల ఐక్యత కోసం మాత్రమే” అని వివరించారు. మా అమాయకత్వాన్ని, మంచితనాన్ని ఆసరగా చేసుకుని ఇన్ని రోజులు మమ్ములను బానిసలు చేసి వాడుకున్నారు, మాతో ఆడుకున్నారు. మనలో మాకు సాట్ల తవుడు పోసి కుక్కలకు తాకులాట పెట్టి మమ్ములను ఐక్యం కాకుండా చేసి వాళ్లు రాజ్యమేలుతున్నారు” అని అన్నారు. ‘గాంధీయవాతం అని కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులమై పార్టీ కోసం పనిచేసినాము. దొరలను, పటేల్ లను పదవుల్లో కూర్చోపెట్టినాం. అక్కడ మాకు అన్యాయం చేస్తున్నారు అని, అరచేతిలో తేనే పోసి మోచేతిని నాకించించారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల పార్టీ అనేది ప్రజలకు తెలిసిపోయింది. మమ్ములను అణగదొక్కి కొంత మంది స్వార్థపరులకు కింది స్థాయి పదవులు ఇచ్చి మా పెదవులను మూయించారు. ఆ పార్టీతో బీసిలకు ఏనాడు న్యాయం జరగలేదు, జరుగుతుంది అని ఆశించడం లేదు” అని అన్నారు.

“ఆ తర్వాత తెలంగాణ సెంటిమెంట్ తో వచ్చిన పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేస్తున్న పార్టీ అని సబ్బండ బీసి జాతులు అన్ని ఏకమై తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసినాము. ఆ ముసుగులో మా పోరాటాన్ని, మా బలాన్ని, మా బలగాన్ని ఉద్యమం కోసం వాడుకున్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత రాజ్యాధికారంలో పదవుల్లో మాకు న్యాయం జరగలేదు. పార్టీ మొత్తం కుటుంబ పెత్తనం, దొరల సామ్రాజ్యం. ఆ పార్టీతో మాకు న్యాయం జరగదు, జరుగుతుంది అని ఆశించడం లేదు” అని అన్నారు. ‘బిజేపీ పార్టీ వంతుకు గంతు వేసినట్లు ఎన్నికల ముందు వచ్చి బీసి నాయకుడు అధ్యక్ష పదవిలో ఉంటే తొలగించి బీసి ముఖ్యమంత్రిని చేస్తాము అని రాష్ట్రంలో ఉన్న బీసి సెంటిమెంట్ ను క్యాచ్ చేసుకోవాలని చూసింది. కానీ ప్రజలు అవకాశం ఇవ్వలేదు. బీసి ప్రధాని అని పేరుకే కానీ ఆ పార్టీలో మొత్తం అగ్రవర్ణం నాయకుల పెత్తనం. బిజేపీ పార్టీ మోడిని బీసి నాయకుడిని చూపి అధికారం మొత్తం అగ్రవర్ణం వారి చేతిలో ఉంచుకుంటుంది. రిజర్వేషన్ తెచ్చి బీసిలకు తీరని అన్యాయం చేసింది. రిజర్వేషన్ ను మేము వ్యతిరేకం కాదు, 4% ఉన్నవారికి 10% రిజర్వేషన్ అంటే అది ఆమోదయోగం కాదు” అని అన్నారు. అందుకే ఈ పార్టీలన్ని బీసిలకు న్యాయం చేయవు అని భావించి బయటకు వచ్చి పోరాటం మొదలు పెట్టినాము. మొదట కొంత మంది ఈ పోరాటం ముందుకు సాగదు అని వెకిలి చేసినా, రాను రాను ప్రజల్లో చైతన్యం రావడం తో ఉద్యమం నేడు తెలంగాణలో క్షేత్రస్థాయిలో పోరాట జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది, ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. పదవులకు పెదాలు మూసుకునే కాలం కాదు, అన్యాయాన్ని ప్రశ్నించే విప్లవం ఇది” అని అన్నారు. “రేపు జరగబోయే కార్యక్రమానికి యావత్ దేశం నుంచి బీసి నాయకులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ఉద్యోగ సంఘాలు, అధికారులు, విద్యార్థులు అందరు స్వచ్ఛందంగా కదిలి వస్తున్నారు. ప్రతి ఒక్క బీసి తమ తమ స్థాయికి చైతన్యం అయి చైతన్యం చేయాలి. అందుబాటులో ఉన్నవారు తప్పకుండా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి” అని బోయపల్లి శ్రీరాములు అన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీకమిషనర్ చీమ వెంకన్న సెక్రటేరియట్ కు బదిలీ



**షాద్ నగర్, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ చీమ వెంకన్న బదిలీపై తెలంగాణ సెక్రటేరియట్‌కు వెళ్తున్నారు. రెండేళ్లపాటు షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో కొనసాగించడానికి సహాయ సహకారాలు అందించినందుకు స్థానిక ప్రజలకు, నాయకులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చీమ వెంకన్న మాట్లాడుతూ, “ప్రభుత్వ ఉద్యోగాలలో బదిలీ సహజం. షాద్ నగర్ పట్టణం నిజంగా ఒక అద్భుతం. ఇక్కడి ప్రజలు మరియు నాయకులు నాకు అందించిన తోడ్పాటును నా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేను. మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలలో వారి సహకారం ఎంతో అమూల్యమైనది. ప్రతిఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను ఎక్కడికి వెళ్లినా ఇక్కడ అందించిన సేవలు జీవితాంతం గుర్తుండిపోతాయి” అని అన్నారు. చీమ వెంకన్న ప్రత్యేకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, బక్కని నర్సింలు, ప్రతాప్ రెడ్డి, బీశ్వ కిష్టయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ కే నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్, మరియు పట్టణ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో కలకాలం గొప్పగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను” అని పేర్కొన్నారు

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మేడ్చల్ రవాణా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్ %ఽ% ది రాయల్ క్లబ్ ఆఫ్ రైడర్స్ గ్రూప్ సభ్యుల భాగస్వామ్యంతో పేట్ బషీరాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, “రోడ్డు భద్రతా నియమాలను పాటించినప్పుడే మనం సురక్షితంగా గమ్యానికి చేరుకోగలము. తద్వారా మన కుటుంబం సంతోషంగా ఉండవచ్చు. వాహనాన్ని నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాన్ని నడపకూడదు. రోడ్డు ప్రమాదాలలో అత్యధికులు యువకులే. క్షణికావేశంలో వాహనాలను వేగంగా నడపడం ద్వారా ప్రమాదాలకు గురై, కన్నవారికి బాధను మిగల్చడం తగదు” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి రఘునాథన్ గౌడ్, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎంవీఐ సాధుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీనుబాబు, శిల్పా, ఉమా, శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్ సైక్లిస్ట్ రవీందర్, బైక్ రైడర్ జై భారతి, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణ పరిధిలోని శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెల్దండ మండల గౌడ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్, తాలూకా అధ్యక్షుడు అల్లాజి గౌడ్, మరియు మండల గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, గౌడ యువత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధన కోసం నడుబిగించాలని, గోల్కొండ కోటపై యుద్ధభేరి రగిలించి బడుగు బలహీన వర్గాల జెండా ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధన కోసం గౌడ కులస్తులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రామచంద్రయ్య గౌడ్, మహేశ్వర్ గౌడ్, పెద్దయ్య గౌడ్, అంజయ్య గౌడ్, జంగయ్య గౌడ్, నాగరాజ్ గౌడ్, అల్లాజి గౌడ్, రామచంద్ర గౌడ్, మల్లేష్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ జయంతి



**అచ్చంపేట, జనవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** అచ్చంపేట పట్టణ పరిధిలో తెలంగాణ ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు తెలంగాణ అమరుల స్తూపం వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు మరియు దళిత బహుజన వర్గాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెవ్వ పాండు, పాతుకుల శ్రీశైలం, పోలేరవి, మేకల పాండు, యతిరాజు, నాగేష్, మాణిక్ బాబు, మహబూబ్ అలీ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం




**హైదరాబాద్, జనవరి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్ చంపాపేటలో సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ, మరియు సిబిఎం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యశ్వంత్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, “సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హాస్పిటల్ ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలు అందిస్తుంది” అని అన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు, ప్రముఖులు, వైద్య సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన కల్వకుర్తి సీఐ నాగార్జున



**కల్వకుర్తి జనవరి 31( (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి పట్టణ పరిధిలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న రోడ్డు ప్రమాద ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషి ణి మాజీ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్ చర్చించారు కల్వకుర్తి నుండి మహబూబ్నగర్ హైదరాబాద్ వెళ్లే బస్సులు ఏర్పాటు చేసిన స్టేజీల వద్ద నిలపాలని సూచించారు

